శ్రీ వాసుదేవశతకము.

కాకినాడ కాపురస్థులు కస్తూరి పెదకామేశ్వరరావుచే

రచియింపఁబడి ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు.

కాకినాడ:—పట్టమట్ట శేషగిరిరావుగారి జార్జిప్రెస్‌యందు ముద్రితము.

1924. [వెల 0—1—0.

య్యలారా !

ఈగ్రంథమును వ్రాయుటకు నాకిదియే ప్రథమయత్నంబైయున్నది. నేను శాస్త్రాది విద్యలనభ్యసించలేదు. సకలాంతర్యామియగునీశ్వరునిభక్తియే ముఖ్యమగు త్రికరణాభిప్రాయమగుటచేతను భక్తవరులకు పఠనీయంబగుటచేతను తద్విషయమును నామిత్రులగుబుధవరులు, లోకంబునవ్యాప్తిచేయవలెనని పలుభంగులప్రోత్సాహింప, నీగ్రంథమునువ్రాసితినిగాన, క్షీరనీరన్యాయమును సారంబుగ నిందలి దోషంబుల విడనాడి యొప్పులమన్నింపవేడెద.

ఇట్లు విన్నవించువిధేయుడు
గ్రంథకర్త.

ఇండియన్‌బామ్

ప్రసిద్ధిపొందినడాక్టరులచే పరిశీలించబడి సర్టిఫికెట్లు పొందుచున్నది.

ప్రతియింటను ప్రతి ప్రయాణీకునివద్దను నుంచతగినది.

మంచిగుణముకలిగిన వస్తువులచే తయారు చేయబడుచున్నది

అన్ని నొప్పులకు అద్భుతమయిన గుణమునిచ్చును.

తేలుకాటుకు, పార్శ్వపుతలనొప్పి, పక్షవాతనొప్పులకు గుండెలో బరువుకు, కాళ్లలాగడమునకు, నడుమునలుపుకు, రుతుసూలకుదివ్యౌషధము. పైకిమాత్రము ఉపయోగించుడు. బామ్‌వాడువిధము:—నొప్పిగల భాగమందు కొన్ని నిమిషములు రాసిన బాధనివారణమగును. టయిమునుబట్టి వేడినీళ్లగుడ్డతో కాచిన నతిత్వరలో కుదురును.

సీసా **8** అణాలు.

జి. నారాయణ్ అండు సన్సు
ప్రొప్రయిటరు.

ఇండియన్‌బామ్‌డిపో, కాకినాడ.

శ్రీ రామచంద్రగురు పరబ్రహ్మణేనమః

శ్రీ వాసుదేవశతకము.

---

౧ శ్రీ జగన్నాథపరమేశ దివ్యలాస
భక్తమందార మురవైరి భానుతేజ!
శిష్టరక్షక దుష్టులంజీల్చునాడ
దీనజనవర్తి శ్రీ వాసుదేవమూర్తి.

౨ శతకమొక్కటినీకు నంకితముఁజేయ
దలచి శ్రీ వాసు దేవశతకమనంగఁ
బెద్దలయభిమతముఁబట్టి పేరనిడితి ॥దీ॥

౩ భక్తియేముఖ్యమైన భావంబుగాన
గణయతిప్రాసముఖ్యలక్షణములందు
దోషమున్ననుద్రోయ బుధులనుగోలుతు ॥దీ॥

౪ ధరణిలోబాధలన్నియు దఱుమివేయఁ
దగజనించిన వసుదేవతనయ కృష్ణ
బాలక్రీడలువేవేల బరగినట్టి ॥దీ॥

౫ భానువాసరమున నీవుపరమపురుష
యష్టమీతిథియందు నింపమరురోహి
ణియనునక్షత్రమున బుట్టినయనమాన ॥దీ॥

౬ నందనందన గోపాల మందహాస
సుందరాకారనామోదఁ సందియంబు
లేదు,ననుబ్రోచి కరుణించు వేదవేద్య ॥దీ॥

వాసుదేవశతకము.

౭ నీవు శకటాసురుని ద్రుంచి నెగడువాఁడ
సత్యమున సూర్య చంద్రుల జరుపుప్రోడ
కుపితపూతనప్రాణముల్ గొన్నవాఁడ ॥దీ॥

౮ అటవి కాళియు ఫణిరాజు యమున సరసి
లోసనుండి విషంబుచే హానిసేయ
ధీర! పసిగెలఁ ద్రొక్కి మర్దింపలేదె॥దీ॥

౯ పుండరీకాక్ష గోవింద పూర్ణచంద్ర
అండజావాహ గోవింద హరిముకుంద
నిండుకారుణ్యమున బ్రోచు నీరజాక్ష॥దీ॥

౧౦ పసులపాలన మొనరింప పటిమగల్గి
భూసురులను గోసురులను భూజనులను
రక్షణము సేయు నీలాంగ రమ్యరూప ॥దీ॥

౧౧ ముద్దులొలుకంగ గజ్జెలు మొరసి కాళ్ల
ఘల్లుఘల్లున నాట్యంబు గంటకింపు
గా నొనర్చెడి జగదీశ కంజనేత్ర ॥దీ॥

౧౨ మున్ను నీ బాల్యమందున ముదముతోడ
బ్రాఁతులను సిద్ధులను జేసి మనిచినట్టి
పాపసంహార శ్రీకృష్ణ పరమపురుష ॥దీ॥

౧౩ ధర్మపురుషుల బాధింప ధరణి బుట్టి
నట్టి యసుర వ్రజంబు నీ కడ్డముగ నె
దుర్కొనంగఁ జంపిన దేవ దురితదూర ॥దీ॥

౧౪ నయవిరహితుఁ గంసుని జంపి జయము పొంది
తల్లిదండ్రుల ప్రియము పొందంగ నుగ్ర
సేనుని నయముగా రాజుఁ జేసినట్టి ॥దీ॥

వాసుదేవశతకము.

౧౫ కృష్ణ గోవర్ధనగిరిని కేలబూని
విందుముదమున వ్రేలిపైనిల్పలేదె
చిరుతనంబున యసురులజీల్పలేదె ॥దే॥

౧౬ బిడ్డవైయుండునప్పుడు ప్రియజననికి
గోప! నీవిశ్వరూపంబుఁజూపలేద
నంతసంబైనచర్యలన్ నల్పలేద ॥దే॥

౧౭ గోకులంబునఁ బుట్టినగోపబాల
వ్యాకులత్వముఁ బాపెదు వ్యాసపూజ్య
గోపికానాథ సురవర గుణఘనుండ ॥దే॥

౧౮ మున్ను కురురాజు మద్బుద్ధిమూలమునను
పాండవాంగన ద్రౌపదిన్ నిండుకొలువు
నందుమానభంగముసేయ నడ్డుపడిన॥ దే॥

౧౯ అంతనీవామెమొరలనునాలకించి
నంతనంబున కురురాజు స్వాతిశయము
నణచినట్టి రాధాపతీ యాదిదేవ॥

౨౦ పాండుకురులకుగల్గినభండనమున
పాండుపక్షమునందునభాతితోడ
[illegible]యరునాశనముజేసి చెలఁగినట్టి॥

౨౧ కమలగర్భుఁడుగోగోపగణములన్ని
మాయజేయ నయ్యయిరూపులైయనిమి
షమునచెలగిన నాగభూషణ సుమిత్ర॥దే॥

౨౨ కాంతలందరుచీరలుగట్టుమీద
జేర్చియమునలో స్నానముల్ జేయుచుండ
లజ్జవిడపించి కామితలబ్ధినిచ్చు॥దే॥

వాసుదేవశతకము.

౨౩ వజ్రికురిపించు బహుశిలావర్షమునకు
కదలుచేపల్లెపై కొండగొడుగుగాగ
విక్రమోద్ధతిఁబట్టిన వేదవేద్య॥దీ॥

౨౪ బాలగోపాల శ్రీలోలనీలవర్ణ
పద్మనాభుండ కరిరాజపాల శౌరి
పతితపావన సురవర పంకజాక్ష॥దీ॥

౨౫ సుజనసంరక్షణార్థమై సొంపుమీఱ
సోమకాసురునణచిన సుందరాంగ
రాజవసుదేవపుత్త్రుండ రంగనాథ॥దీ॥

౨౬ ఇందుసుందరవదనంబునందుమిగుల
మందహాసముతో మోదమొందుదేవ
పక్షిరాజవాహన నరపాల తండ్రి॥దీ॥

౨౭ భక్తులనుగాచు శ్రీకరభవ్యచరిత
ముక్తినిచ్చెదు సర్వేశ మురహరుండ
రాజగోపాల శుభకరరమ్యరూప॥దీ॥

౨౮ దశరథేశునిసుతుఁడవై ధరణిలోన
రామరూపంబుతోడను రావణాసు
రునివధించుసీతాపతీ రుద్రమిత్త్ర॥దీ॥

౨౯ సురలుపక్షమునందున సుస్థిరముగఁ
జేరరక్షించు వామన శేషశయన
మోక్షదాయక దయజూపు పక్షివాహ॥దీ॥

30 పాలకడలిని ఫణిరాజుపాన్పుమీద
బవ్వళించినసుకుమార పరమపురుష
ఆదిలక్ష్మితో సుఖమొందునంబుజాక్ష॥దీ॥

వాసుదేవశతకము.

౩౧ రుక్మిణీమణీపతీ! రుద్రమిత్ర
మత్స్యరూపుఁడ శ్రీరామ మానవేశ
విశ్వరూపంబుఁ జూపిన వేదవేద్య ॥దీ॥

౩౨ శంఖచక్రధరా శ్రీ త్రిశంకువంశ్య
దీనబంధూ దయాంభోధి గానలోల
రాజసామ్రాజ్య ధీర్త్య ధురంధరుండ ॥దీ॥

౩౩ సుగుణమణి కౌస్తుభము చేత నెగడువాఁడ
పార్వతీసోదరుఁడగు పద్మనాభ
ద్రౌపతీమానరక్షక రమ్యవేష ॥దీ॥

౩౪ ఔర! యాజానుబాహుండవైన నిన్ను
పట్టరానట్టి మదమున బాహుచుంట్రి
శేషశయన సురేంద్ర సుశీలవంత ॥దీ॥

౩౫ రాత్రిఁ బగలును, పగలును రాత్రిఁ జేసి
కాలచక్రము ద్రిప్పెడి నీలదేహా!
దానవాంతక దయఁ జూపు ధరణినాథ ॥దీ॥

౩౬ పలువిధంబుల పెక్కు రూపములతోడ
గూడి భక్తుల డెందము ల్గొనెడువాఁడ
తడవి నిజమును గని పెట్టఁదనరువాఁడ ॥దీ॥

౩౭ వినుత! హృదయేశ్వరుండ సిఘనుల చేత
పిలువబడు పుండరీకాక్ష భిన్నరూప
ముక్తిదాయక దయఁ జూపుము రమారుండ ॥దీ॥

౩౮ కృష్ణ బలరామసోదర కృష్ణవర్ణ
ఘనయశుండవు పరవేశ కల్లలాడు
కాపురుషులను శిక్షించు గోపబాల ॥దీ॥

వాసుదేవశతకము.

౩౯ నీదుమహిమను సర్వజ్ఞానేస్తుతింతు
పట్టరానిముదముతోడభజనసేయు
కాంక్షిందోడురావెన్నపాలపూజ్య ॥దీ॥

౪౦ గరుడగమనయధోక్షజకమలనేత్ర
సర్వమునునీవెయనినేను నిర్వహింతు
శాంతగుణభూషవ్యాసుభాషసాధుపోష ॥దీ॥

౪౧ మానిహృద్వాస, సువిశాల, మందహాస
మమతదీర్పనమాధవవిమలగాత్ర
విదితశౌర్యాండధైర్యాత్మవిబుధవరద ॥దీ॥

౪౨ జాతిభేదంబునీకు, లేశమును లేదు
బీదసాదలవిభజనలేదునీకు
అంతయునుసమానము నీకునార్తరక్ష ॥దీ॥

౪౩ పాండురంగపురమునందునిండివెలసి
పరమభాగవతోత్తమభజనవడసి
గాచిబ్రోచినసర్వేశకరివరదుడ ॥దీ॥

౪౪ సభలుచేసెడిచోటనీస్తవముమెండు
వైభవమువెల్గుచోటనీశోభమెండు
క్షీరసాగరశయనమురారిశౌరి ॥దీ॥

౪౫ తపమునియందునీవెప్రతాపదీప
హాస్తియందునసీవె మహాత్మ దేవ
సర్వమునునీవెజగదీశసరసిజాక్ష ॥దీ॥

౪౬ తోటలునుదొడ్లుసస్యముల్ దురితదూర
బాగుచేయుచుంగాపాడుభాగధేయ
వర్షధారలుగురిపించుపరమపురుష ॥దీ॥

వాసుదేవశతకము.

౪౭ తోట్రుపాటుననున్నప్పుడూరుచుందు
రెంతపాపమువచ్చునోసుంతయైన
నేరికప్పుడు తెలియదోయీశ్వరేశ ॥దీ॥

౪౮ శివప్రతిష్ఠనుసల్పినసిద్ధసాధ్య
కవివరులఁబోషణముచేయు కలుషగహిత
మాటిమాటికినీశక్తి చాటువాఁడ ॥దీ॥

౪౯ వరద! వేంకటరమణమూర్తి రఘువంశ్య
జానకీరామ సుందరమానవేశ
నాదుకోర్కెనుదీర్పవ నళిననేత్ర ॥దీ॥

౫౦ భానురూపంబుననుపేంద్ర భాసురముగ
జ్యోతిమెంతయు జగమునఁజూపువాఁడ
విజయరామ మనీషపవిత్రచరిత ॥దీ॥

౫౧ తాటకినిమర్దనముజేసి ధరణిలోన
వెలసి యసురులఁజంపంగ విష్ణుదేవ
కుసుమవర్షముగురిసెను వసుమతీశ ॥దీ॥

౫౨ నాల్గువేదంబులనుబట్టి నీల్గుసోమ
కాసురునిజంపిదెచ్చిన దానపోష
సర్వలోకంబులేలెడి సదయహృదయ ॥దీ॥

౫3 రామరూపంబుదాల్చి వరంబులిచ్చి
వేడుకొన్నట్టిబుధులకు వేడ్కదీర్చి
యాప్తకార్యసిద్ధినిజేయు నినకులుండ ॥దీ॥

౫౪ చిఱుతనంబున చంద్రునిజేతఁబట్టు
టకును బంతెంబుఁబట్టితుట్టతుదకు ఘన
మైనయుద్ధంబులోఁజూచి యాదుకొన్న ॥దీ॥

౫౫ శూరనినుభర్తగాగోరు శూర్పణఖను
నీదుసోదరుచేతను నవముపెట్టి
గట్టిశిక్షవిధించిన ఘనుఁడవీవ ॥దీ॥

౫౬ చండశాసనప్రబల కోదండరామ ॥దీ॥
అంతయింతయు నెంతయోసుంతయైన
గానరానట్టి యఖిలేశ కన్నతండ్రి ॥దీ॥

౫౭ నీవెతండ్రివి నీయింటినిఖిలమాత
నీవెసర్వంబు జగదీశ నీరజాక్ష
బాలశశిధరమిత్ర సద్భవ్యగాత్ర ॥దీ॥

౫౮ రణమునందున నీదుశూరత్వమహిమ
సాటిలేదనివినియుంటి సర్వసాక్షి.
యాదిమూర్తివియని గొనియాడుచుంటి ॥దీ॥

౫౯ వినుతిగైకొను జానకీ విభుఁడ రామ
యాదినారాయణుండగు వేదవేద్య
గరుడగమనుండ నీలాంగ కమలనయన ॥దీ॥

౬౦ భువినహల్యనుబ్రోచిన పుణ్యపురుష
పాండురంగమహానుభావ యనిరుద్ధ
గోపికానాధ మోహనీశ కోమలాంగ ॥దీ॥

౬౧ పట్టణంబువిపణి చెట్టుగుట్టమొదలు
వస్తువులన్సృజియించిన వసుమతీశ
నిర్వికారుండనిర్గుణ నిరుపమాన ॥దీ॥

౬౨ ప్రబలదండకవని త్రోవపట్టినావు
పట్టిదుష్టరాక్షసులనుగొట్టినావు
గొట్టిమునులకు మోదము జేకూర్చినావు ॥దీ॥

వాసుదేవశతకము.

౬౩ పర్వతశిఖరములమీద భక్తితోడ
దపము జేసెడిమునులకు దనివిదీర
కామితార్థములిచ్చిన రామకృష్ణ ॥దీ॥

౬౪ స్వర్గలోకంబటన్నను సాధుపోవ
నీదులోకంబుకోరకయి నెన్నునమ్మి
చుంటిగావున దానినిజూపరావ ॥దీ॥

౬౫ బ్రాహ్మణక్షత్రియులు వైశ్యపాదజులను
నాల్గుజాతులు కానియనాథులైన
వారిగూడనినువేడ వరములిడిన ॥దీ॥

౬౬ జాతిమతభేదరహితుండ జానకీశ
కరుణామూర్తి భవించిన కరణిధరణి
దివ్యరూపంబుదాల్చిన దేవదేవ ॥దీ॥

౬౭ హాహిరణ్యాక్షుండన్న యసురవరుండు
భూమినంతయుజుట్టగ బుధులమొరల
విని వరాహంబవైవాని దునిమినట్టి ॥దీ॥

౬౮ చింతలనుబాపు శ్రీకరచిద్విలాస
శేషశయనానంద విశ్వేశశీలవంత
భద్రగుణధామ శ్రీరామ భవ్యనామ ॥దీ॥

౬౯ భవ్యకరిరాజుమకరిచే బాధనొంద
కరిమొరలువిని వానిని గాచిబ్రోచి
యాపదుద్ధారకుండవైన రూపవంత ॥దీ॥

౭౦ అన్నియవతారములునీవె యవ్వుటవలన
వివిధనామావళులతోడ వేడుచుంటి
నీదుభక్తుండనన్నుబ్రోవుమనాదిదేవ ॥దీ॥

౭౧ పుణ్యధామంబు భద్రాద్రిపురమునందు
వెలసినట్టి శ్రీజానకీవిభుఁడఘనుఁడ
నీచుమారీచుజంపిన నీలవర్ణ ॥దీ॥

౭౨ చిత్తమందుననినుసదా సేవజేసి
దినదినంబును వేడంగ దీనపోష
కరుణతోనను బ్రోవుము కరివరదుఁడ ॥దీ॥

౭౩ సాంద్రమగు మూఢమతినుండి సాధుమార్గ
మును నిరూపించు మురహరి ముక్తిదాయ
కుండవని వేడదొడగితిపాండురంగ ॥దీ॥

౭౪ వేంకటేశుఁడవీవె కవీంద్రుఁడవు ర
మేశ వైకుంఠనాథ లక్ష్మిసనాథ
విద్యయనుభూషణముచేత వెలయువాఁడ ॥దీ॥

౭౫ నీదుకరుణనుగొనుటకు నిండుభక్తి
తోయనేకులు యాత్రలుజేయుచుందు
రట్టివారలఁగాపాడు నార్తరక్ష ॥దీ॥

౭౬ పరశురామునిగర్వంబు భంగపఱిచి
సమరవిజయంబు గాంచుచు సంతతమును
సకలహితకరవర్తనజరపుశౌరి ॥దీ॥

౭౭ వాయుదేవునివలెనీవు వసుధలోన
వర్షధారలతోఁగల్పి ప్రళయముగను
యుల్లకల్లోలములుసేయు నమరనాథ ॥దీ॥

౭౮ అగ్నిదేవునివలె బడబాగ్నివలెను
యర్ణవంబుననీశక్తి యక్కజముగ
జూపుచుండెడి క్షితినాథగోపబాల ॥దీ॥

వాసుదేవశతకము.

ప॥ అధమరాజులవధియింప రధము నెక్కి
పారధివలెను దత్పార్ధహితముగను
కదనమున కేగి కౌరవవధనలిపిన ॥దీ॥

చ౧ రామనరసింహ వామన రామరామ
కృష్ణగోవింద కేశవ కృష్ణకృష్ణ
విష్ణుశశివర్ణ శ్రీకరవిష్ణు విష్ణు ॥దీ॥

చ౨ నగము వాహిని నరసులు నాకనంబు
యర్ణవంబు విభావరి యహము మొదలు
గాగలవియన్ని రూపించు కమలనాథ ॥దీ॥

చ౩ పుణ్యపాపములను మష్ట పుణ్యపరుల
బిన్నపెద్దలసాధుల బ్రీతితోడ
సృష్టిజేయుచు నరులకు నిష్టమిచ్చు ॥దీ॥

చ౪ రాహువను వాడు సుధకయి రాజనముగ
సురలపంక్తిని కూర్చుండ సుస్థిరముగ
భానుసోములు సూచింప వాని జంపు ॥దీ॥

చ౫ అష్టదిక్పాలకులు నిన్ను ననవరతము
స్మరణజేయుచుందురుగాన సమరవిజయ
మెంతనీ దివ్యమహిమంబు యిందిరేశ ॥దీ॥

చ౬ పక్షిరాడ్వాహనుండగు భానుతేజ
శిక్షకర్హులగు జనులను జెల్చువాడ
మునిజనువినుత నిత్యంబు నిను భజింతు ॥దీ॥

చ౭ పార్థసారథిగోరిరి ప్రాపునాడు
పాపముల పారదోలెను పతితపావ
నుండ సంస్తోత్రపాత్ర వినోదగాత్ర ॥దీ॥

౮౬ భద్రగిరినిలయుఁడవై సుభద్రకోర్కె
దీర్పనట్టి జగన్నాథధీయుతుండ
నీదుసోదరులతోఁగూడి నెగడువాఁడ ॥దీ॥

౮౭ కలవుజలరాశియందున గాలియందు
కలవుగగనంబునందున నలుదశలను
కలవుకుంభినియందున గాలమందు ॥దీ॥

౮౮ నీవెబలసోదరుండవు నీవెయాశ
పుత్రుఁడవు నీవె దేవకీపుత్రుఁడీవె
సద్గుణాఢ్యమురాసురసంహారుండ ॥దీ॥

౮౯ నీవెరమ్యరూపుండవు నీరజాక్ష
నీవెశ్రీమహాదేవతాధిభుఁడవు
నీవెసర్వేశ్వరుండవు గావదేవ ॥దీ॥

౯౦ ఆదిమధ్యాంతరహిత యానందభరిత
కరుణగలపితృగణంబుల గాంచుచెప్పుము
జగమునంతయుఁ బాలించు జలజనాభ ॥దీ॥

౯౧ అఖిలలోకేశ్వరుండగు హాసనిమిత్తి
గేహదేవిసుతుఁడవౌ దేవదేవ
పాండుపుత్రులఁగాచిన భవ్యచరిత ॥దీ॥

౯౨ వివిధంబులవేషముల్ వేయువాఁడ
ఘనవిరాడ్రూపంబున బుట్టినట్టి
పరమపావనచరివర నిరుపమాన ॥దీ॥

౯౩ క్షేమ మేమంతు తొల్లిట్టి సేవకులను
విశాలకారుణ్యమున బ్రోచు విశ్వరూప
పద్మలోచన శ్రీకృష్ణభక్తవరద ॥దీ॥

వాసుదేవశతకము

౯౫ నీదుభువనంబు మేలగు నీదుమహిమ
నీనివాసము నీనిజమైనరూప
మెటులనుండునొ జూపవే యిందిరేశ ॥దీ॥

౯౬ భక్తిమార్గంబు జూపెడి పరమపురుష
భాగ్యభోగ్యాదులిచ్చు నారోగ్యకరుడ
సస్యము ఋజీవనంబిచ్చు సమరవిజయ ॥దీ॥

౯౭ రాజభక్తి నిష్ఠ హెచ్చించి రాజ్యమరుల
దీవనలజేసి వారిని దేశముగను
వృద్ధిజేయుటమా మొర యుద్ధవిజయ ॥దీ॥

౯౮ భువిని నేలెడు రేనినంపూర్ణకరుణ
నాయురారోగ్యములనిచ్చి హాయినిచ్చి
యుల్లసిల్లఁగఁ గాచి వర్ధిల్లజేయు ॥దీ॥

౯౯ జయసురేంద్ర సుగుణసాంద్ర జయనరేంద్ర
జయసునేత్రి కులపవిత్రి జయసుగాత్రి
జయహృషీకేశ ధరణీశ జయరమేశ ॥దీ॥
మంగళము నీకు మృషభాషాగ్రహీనచిత్త
మంగళము పాపరహిత శ్రీరంగరంగ ॥దీ॥

౧౦౦ పృథివిఁ గస్తూరికులజుండ వేంకయాఖ్య
పౌత్రుఁడను గృష్ణానంద సుపుత్రివరుఁడ
రామనూంబికాగర్భసంభవుఁడనిదె ॥దీ॥

౧౦౧ చతురతరవిద్య లేమియుఁ జదువలేదు
క్షితిని పెదరామయాఖ్యుఁడ శతకమాల
గూర్చియర్పించితిని గయికొనుము దయను ॥దీ॥

శ్రీ వాసుదేవశతకము సంపూర్ణః

శ్రీ వాసుదేవశతకము

SL NO·454

13415